# పత్రికా ప్రకటన

## ప్రణాళికా బద్ధంగా విశాఖ అభివృద్ధి

## ఆకర్షణీయంగా బీచ్ రోడ్ లో నెరోలాక్ బెంచీలు

వియంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్

వియంఆర్డిఏ, డిసెంబర్ 12: విశాఖ బీచ్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నామని వియంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు తెలిపారు. నేరోలాక్ సంస్థ బ్రీథింగ్ సిటి పేరుతో టి.యు.142 వద్ద ఏర్పాటు చేసిన హైబ్రీడ్ బెంచీలను కమిషనర్ పి. కొటేశ్వర రావు తో కలిసి గురువారం ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విభజన అనంతరం విశాఖకు రాష్ట్రంలోనే అత్యంత ప్రాముఖ్యత పెరుగుతోందని , అందుకు తగ్గట్టుగానే పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా వియంఆర్డిఏ ద్వారా రూపకల్పన జరుగుతోందని అన్నారు. బీచ్ రోడ్ లో త్వరలో ఇంటెగ్రటెడ్ ప్రాజెక్టు కు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు శంకుస్థాపన చేయనున్నారనియన్నారు. నేరోలక్ సంస్థ ఏర్పాటు చేసిన బెంచీలు కర్షణీయంగా, సందర్శకులను ఆకట్టుకునేలా ఉన్నాయని, ఆ సంస్థ నిర్వహకులను అభినందించారు. ఇకపై ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో పలు ప్రొజెక్టులను చేపట్టడం జరుగుతుందన్నారు. నేరోలక్ సంస్థ 2022 కల్లా విశాఖ లో తమ కార్యకలాపాలను ప్రారంభించడం జరుగుతుందని , దీనివలన ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

కమిషనర్ పి. కోటేశ్వర రావు మాట్లాడుతూ టి.యు. మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ, ఆర్టిస్టిక్, హై బ్రీడ్ సిటింగ్ సందర్శకులకు సౌకర్యవంతంగా ఉంటుందని

పేర్కొన్నారు.  విఎంఆర్డిఏ ద్వారా చేపడుతున్న  ప్రాజెక్టులకు  ప్రైవేట్  భగస్వామ్యం తో పరస్పర సహకారంతో ముందుకెళ్తామని అన్నారు.  బీచ్  ఫ్రంట్ లో అనేక సుందరమైన ప్రాజెక్టులు  ఉన్నాయని, భవిష్యత్తు లో వీటిని మరింత సుందరంగా, అద్బుతంగా తీర్చనున్నామని అన్నారు.

నేరోలక్ సంస్థ ప్రతినిధి పీయూష్ బచ్చలస్ మ్లాడుతూ నేరోలక్ సంత ఏర్పడి వంద సం.లు పూర్తయిన సందర్భంగా విశాఖ బీచ్ రోడ్  నందు సి.ఎస్.ఆర్ క్రింద 25 లక్షల విలువైన ఎకో ఫ్రెండ్లీ బెంచీలను ఉచితంగా ఏర్పాటు చేశామని  తెలిపారు. ఎలాంటి వాసన లేని, లెడ్ , రసాయనాలు వాడని, ఫంగస్ ను తట్టుకునే, యాంటీ బాక్టీరియాల్ పెయింట్స్ తో తయారు చేశామని అన్నారు.

ఈ కార్యక్రమం లో  ఎస్.ఈ రామ్ మోహన్ రావు,  ఈఈ లు  బలరామ రాజు, భవాని శంకర్, సోమశేఖర్  తదితరులు హాజరైనారు.

జారీ: , పి.ఆర్.ఓ, విఎంఆర్డిఏ